**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.23.12.2018.**

# మోటారు సైకిళ్ళు దొంగతనం చేసే ఇద్దరు నిందితుల అరెస్ట్

***నిందితుల వద్ద నుండి మూడు కేసులలో సుమారు రూ.2. 25 లక్షల చోరీ సొత్తు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ మరియు లా & ఆర్డర్ డిసిపి జోన్-1 శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గార్ల పర్యవేక్షణలో సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ అంకినీడు ప్రసాద్ గారి ఆదేశాల మేరకు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు బైకు దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.23.12.2018న విజయవాడ పటమట క్రైమ్ పోలీసులకు అందిన సమాచారము మేరకు పాత నేరస్తుడైన తాతపూడి రాజు అలియాస్ నాని(20) అను మరొక వ్యక్తితో విజయవాడ, పటమట, భారతీనగర్‌లో అనుమానంగా తిరుగుతున్నందున వారిని అదుపులోనికి తీసుకొని విచారిచడం జరిగింది.

విచారణలో...విజయవాడ, భారతీనగర్‌కు చెందిన పాత నేరుస్తుడైన తాతపూడి రాజు అలియాస్ నాని(20) గతంలో విజయవాడ నగరంలో పటమట, మచవరం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో బైకు దొంగతనం కేసులలో బాల నిందితునిగా అరెస్టు చేయడం జరిగింది. అతని తల్లి దండ్రులు రాజు విజయవాడలో ఉంటే చెడు వ్యసనాలకు అలవాటుపడి బైకు దొంగతనాలు చేస్తున్నాడని తన అమ్మమ్మ ఉండు తూర్పు గోదావరి జిల్లా, తొండగి మండలం, వేమవరం గ్రామం పంపించడం జరిగింది. అయిన తాతపూడి రాజు తన పాత నేర ప్రవృత్తిని మానక తన చెడు వ్యసనాలను తీర్చుకొను నిమిత్తం మరలా దొంగతనాలు చేయడం జరిగింది.

ఈ క్రమంలో రాజు 1.9.2016న సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కస్తూరీబాయిపేట, కృష్ణ గాస్ట్రో హాస్పటల్ దగ్గర పెట్టిన యక్సెస్ మోటారు సైకిల్‌ను దొంగిలించడం జరిగింది. పై నేరం చేసిన తరువాత రాజు ది.27.5.2017న పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, నాలుగవ రోడ్డులో పార్క్ చేసిన యమహా బైకును దొంగిలించడం జరిగింది. పై నేరం చేసిన తరువాత ది.2.12.2018న తన సొంత అన్నయ్య అయిన తాతపూడి నాగుతో కలసి పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పి.ఎన్.టి కాలనీలో అర్థరాత్రి సమయంలో పార్క్ చేసినటువంటి బుల్లెట్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో పై ఇద్దరు నిందితులు కలసి విజయవాడ నగరంలోని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 మొత్తం 3 మోటారు సైకిళ్ళను దొంగతనం చేయగా వారి వద్దనుండి సుమారు రూ.2.25 లక్షల విలువ చేసే మూడు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

జరిగిన దొంగతనంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పై నిందితులను 23.12.2018న విజయవాడ, పటమట, భారతీనగర్‌లో అనుమానంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

--xx--